# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.23-03-2018.**

## <u>హత్య యత్నం కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2015వ సంవత్సరంలో **క్రైం.నెం.455/2015 సెక్షన్ 307 ఐ.పి.సి** కేసులో నిందితుడైన శ్రీకాకుళం జిల్లా, లింగవలస గ్రామానికి చెందిన బూటు రవికుమార్(33)కు ఈ రోజు అనగా ది.23.03.2018న మహిళా సెషన్స్ జడ్జి గారు నిందితునకు 10 సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, కృష్ణలంకకు చెందిన సిరపంగి ఇస్సాక్ పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద రిక్షా తొక్కుకుని జీవనం సాగిస్తాడు. ది.22.12.2015వ తేది సాయంత్ర సమయంలో ఇస్సాక్‌కు మరియు తనతోపాటు రిక్ష తోక్కుకునే ముద్దాయి అయిన బూటు రవికుమార్‌కు రిక్షా స్టాండ్‌లో రిక్షా పెట్టుకునే విషయమై గొడవ జరిగింది ఇద్దరు సర్దుకుని అక్కడ నుండి వెళ్ళిపోవడం జరిగింది. ఇస్సాక్ తన రిక్షాను గవర్నర్ పేట గ్లోబల్ హాస్పటల్ సమీపంలో రిక్షా పెట్టుకుని తన భార్య మరియు 8 నెలల పిల్లతో ప్రక్కనే ఉన్న అరుగు మీద పడుకుని ఉండగా ది.23.12.2015వ తేది అర్ధరాత్రి సుమారు 01.30 గంటల సమీపంలో నిందితుడైన బూటు రవికుమార్ వారి వద్దకు వెళ్లి సాయంత్రం జరిగిన గొడవను పురస్కరించుకుని ఏమిటిరా నాతో గొడవ పడతావా అని అతనిని చంపాలనే ఉద్ధేశ్యతంతో తనతో తెచ్చుకున్న కట్టర్ బ్లేడ్ సహాయంతో ఇస్సాక్‌పై దాడిచేయగా అతని కుడి నడుము మీద రక్తపు గాయం అయినది మరియు తన 8 నెలల పాపను కుడా కుడి వైపు మెడమీద రక్తపు గాయం చేయడం జరిగింది మరియు అడ్డువచ్చిన తన భార్య మరియమ్మను కూడా చేతులతో కొట్టినాడు. అంతట విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో చికిత్సపొందుతూ ఇస్సాక్ ఇచ్చిన స్టేట్ మెంట్ మేరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ ఎస్.వి.వి.ఎల్.నారాయణగారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన బూటు రవికుమార్(33)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 10 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, మహిళా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.23.03.2018న నిందితునకు 10 సం॥ జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---